నేత్రదానానికి సానుకూలం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

రుయాలో చికిత్స పొందుతూ జె.చిన్నఓబులపతి (36) మృతిచెందారు. అతనిది కడప ప్రాంతానికి చెందిన మిటమనిపల్లి. భర్త ఓబులపతి మృతితో అతని నేత్రాలను దానం చేయడానికి భార్య జె.గ్రేస్‌మేరీ ముందుకొచ్చారని రుయా కంటి విభాగాధిపతి డాక్టర్ చలపతిరెడ్డి తెలిపారు. నేత్రాలను సేకరించి నేత్రనిధి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు పేర్కొన్నారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవిప్రభు, ఆర్ఎంఒ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ నేత్రాలు, అవయవాలు దానం చేయడం వల్ల పేద రోగులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవయవాలను ఉచితంగా అమర్చడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పురప్రజలు ఎవరైనా నేత్రదానం చేయాలనుకుంటే సెల్ నెంబర్ 8500880126లో సంప్రదించాలని పేర్కొన్నారు.

విశ్రాంత స్టేషన్ మాస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్

రైల్వే రిటైర్ స్టేషన్ మాస్టర్లకు పెన్షన్ కోత దారుణం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రైల్వే రిటైర్ స్టేషన్ మాస్టర్లకు రెండు మూడు లక్షల రూపాయల పెన్షన్ కోత విధించడం దారుణమని ఆల్ ఇండియా రిటైర్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ మురళీధర్ డిమాండ్‌చేశారు. మంగళవారం తిరుపతి పిఎల్ఆర్ గ్రాండ్ హోటల్లో దేశవ్యాప్తంగా రిటైర్ రైల్వే స్టేషన్ మాస్టర్ల సమావేశం జరిగింది. మురళీధర్ మాట్లాడుతూ రకరకాల కుంటిసాకులు చెబుతూ విశ్రాంత స్టేషన్ మాస్టర్లను ఇబ్బందిపెట్టడం సరికాదన్నారు. 80 ఏళ్ల తరువాత పెన్షన్ ఐదు శాతం పెంచడం సరికాదన్నారు. రైల్వే నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత చికిత్స అమలు చేయాలని కోరారు. త్వరలోనే తమ డిమాండ్ల సాధనకు ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా రిటైర్ స్టేషన్ మాస్టర్ అసోసియేషన్ సెక్రటరీ విజయ్ కుమార్, కేకే శర్మ, కళ్యాణ్ సుందరం పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్

'పోక్సో' చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ సూచించారు. స్థానిక సరస్వతీ బాయ్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాళహస్తి న్యాయస్థానం ఆధ్వర్యంలో మంగళవారం పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే ఎలాంటి వేధింపులైనా ఫోక్సో చట్టం పరిధిలోకి వస్తాయనీ, మీ పరిధిలో అలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటే న్యాయస్థానంను ఆశ్రయించవచ్చని సూచించారు. వారికి ఉచిత న్యాయం అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో దేవుడి పెళ్లి సందర్భంగా బాల్యవాహాలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉందనీ, ఎక్కడైనా అలాంటి సన్నాహాలు చేస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కొనసాగుతున్న సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు వేసిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోందని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని బి.సి., కాపు, క్షత్రియ, రెడ్డి, కమ్మ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలకు పలువురు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరందరి దరఖాస్తులను రెండు రోజులుగా స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు వివిధ బ్యాంకుల ప్రతినిధులచే పరిశీలన చేస్తున్నామని తెలిపారు. 26 వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా సెలవు ఉంటుందని, 27 వ తేదీ తిరిగి ఈ దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు దారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తమ వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. విశ్వనాథ రెడ్డి, మెప్మా సూపరింటెండెంట్ గాలి సుధాకర్, సి.ఎం.ఎం లు కష్ణవేణి, సి.ఎం.ఎంసోమకుమార్ పాల్గొన్నారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో హింసపై 'పిల్'

తిరుపతి టౌన్ : తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని మాజీ ఎంపి సుబ్రమణ్యేశ్వర స్వామి హైకోర్టులో 'పిల్' వేశారు. చాలామంది కార్పొరేటర్లను భయపెట్టి దాడులు చేశారన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తప్ప ఎలాంటి చర్యలూ తీసుకోలేదని, ఎన్నికల సమయంలో హింసను నివారించాలని 'పిల్'లో పేర్కొన్నారు.

7న మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మార్చి 8న మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎపి జెఎసి ఛైర్మన్ ఎస్.సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలిసి, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఏడో తేదీ ఎస్వీ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పెషల్ లీవు ఇవ్వాలని అభ్యర్థించినట్లు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తిరుపతి సిటీ : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి అన్నారు. తిరుపతి నగర ఆటో యూనియన్ 13వ మహాసభ మంగళవారం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, కె.రాధాక్రిష్ణ హాజరయ్యారు. బైరాగిపట్టెడ పద్మావతి పార్కు నుంచి ఆటో కార్మికులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు

పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు

ప్రజాశక్తి - కోట

పంచాయితీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి ఎంపీడీవో గోపి ఆదేశాలు జారీ చేశారు. మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే పంచాయతీల్లో కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలూ లేకపోలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపిడిఒ గోపి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో పి4 సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, చిల్డ్రన్ ఆధార్ సర్వే జరుగుతున్నాయన్నారు. అయితే పంచాయతీ కార్యదర్శులు కొంతమంది నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. డిఎల్‌డిఒ వాణిరెడ్డి పర్యవేక్షణలో కోట ఎంపిడిఒ కార్యాలయానికి రాగా ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడాన్ని గమనించారు. కేశవరం, చిట్టేడు, కోట 1 పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేశారు. మంగళవారం నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు (గూడలి, కోట–3)అటెండ్ కాకపోవడంతో నోటీసులు జారీ

ఇన్‌ఛార్జి ఎంపిడిఒ గోపి 'యాక్షన్'ప్లాన్

చేశారు. అందుబాటులో లేకపోవడమే గాక, ఫోన్ స్విచ్‌ఆఫ్ అని వస్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌ఛార్జి ఎంపిడిఒ గోపి ఐదుగురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం గమనార్హం. అత్యవసర ఖర్చులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీకి మౌలిక వసతుల కల్పన నేపథ్యంలో 14, 15 ఫైనాన్స్ ద్వారా నగదు విడుదల చేసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒ గోపి ఎలాంటి మార్పులు తీసుకొస్తారో వేచి చూడాల్సిందే. సర్వేలో భాగంగా సోమవారానికి 16 శాతం ఉండగా, మంగళవారం ఒక్కరోజే 40 శాతానికి పెరిగింది.

టిడిఆర్ బాండ్ల ధ్రువీకరణ వేగవంతం చేయండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

టిడిఆర్ బాండ్ల ధ్రువీకరణ పనులు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ టి.డి.ఆర్. బాండ్లు అందేలా వారి యొక్క ధ్రువపత్రాలు పరిశీలన చేయాలని అన్నారు. స్వయంగా వెళ్లి స్థల యజమానిని గుర్తించి పరిశీలన చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేక లాగిన్ చేయించి, రిజిస్టర్ చేయించాలని అన్నారు. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. నగరంలో అనధికార భవన నిర్మాణాలు జరకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల పర్యవేక్షణ మనందరి బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్. ఫైళ్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. మాహాపాత్ర, ఏ.సి.పి.లు బాలాజి, మూర్తి, టి.పి.బి.ఓ. లు మధు, వంశీ ఉన్నారు.

మురుగుకాల్వలో చెత్తవేస్తే జరిమానా

మురుగునీటి కాలువల్లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని సప్తగిరి నగర, యశోదానగర్, ప్రశాంత్ నగర్, రైల్వే కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అవుతున్నాయని ఫిర్యాదు చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.ప్రసాద్ ఉన్నారు.

14న అమరావతిలో శ్రీనివాస కళ్యాణం : ఈవో

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఈవో జె. శ్యామల రావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలసి మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా శ్రీనివాస కళ్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కల్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విసతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని కోరారు. సీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రజాశక్తి -చంద్రగిరి

విద్యార్థులు తరగతి గది నుంచి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ అన్నారు చంద్రగిరి పట్టణంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం విజ్ఞాన శాస్త్ర వస్తు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చంద్రగిరి విద్యాశాఖ అధికారిణి లలిత కుమారి రిబ్బన్ కత్తిరించి విజ్ఞాన మేళాను ప్రారంభించారు. అనంతరం విద్యాశాఖ అధికారులు విద్యార్థులు లో కాస్ట్,నో కాస్ట్ తో తయారుచేసిన పలు విజ్ఞాన పరికరాల నమూనాలను తిలకించారు.వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉపవిద్య శాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న వస్తువులను తయారు చేస్తూ సృజనాత్మకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విజ్ఞాన శాస్త్ర పరికరాల నమూనాలను తయారు చేయడంలో గురువుల,పెద్దల సహకారం పొందాలని సూచించారు. ఎంఈఓ లలిత కుమారి మాట్లాడుతూ వివిధ రకాల నూతన ఆవిష్కరణలను చేసిన శాస్త్రవేత్తలను గురించి వివరించారు. ప్రపంచ మేధావులైన శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు చక్రీన్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి ఎస్‌కె బాబు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతికి చెందిన పలువురు కార్పొరేటర్లు జనసేన పార్టీలోకి చేరారు. 12వ డివిజన్ ఎస్ కె బాబు, 28వ డివిజన్ పొన్నాల చంద్ర, 32వ డివిజన్ శైలజ, 33వ డివిజన్ కుమారి, 36వ డివిజన్ సుబ్రహ్మణ్యం, 43వ డివిజన్ రాధ యాదవ్ తో పాటు 9వ డివిజన్ కార్పొరేటర్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువ కప్పించుకున్నారు. వీరంత ఇటీవల జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కూటమికి మద్దతు ఇచ్చారు.

తిరుమల పరిరక్షణకు సైనికుల్లా పనిచేస్తాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

'రాజకీయ పక్షాల వలన ఏర్పడే బోర్డు నిర్ణయాల వలన మా హక్కులు కోల్పోతున్నామని, ఇక తిరుమల పరిరక్షణకు సైనికులుగా ఉంటూ పోరాడుతాం' అని తిరుమల పరిరక్షణ సైన్యం సంఘం ముఖ్య సైనికులు కొలా లక్ష్మీపతి, కష్ణ, హరిప్రసాద్ తదితరులు స్పష్టం చేసారు. తిరుమల కొండపై టీటీడీకి చెందిన పంచాయతీ, రెవిన్యూ విభాగాల వలన స్థానికులుగా తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటూ టిటిడి వారిచే దుకాణాలు పొంది ఆర్థికంగా నష్టపోతున్న పరిస్థితులను మీడియాకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా స్థానికులకు 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న అంశాన్ని టిటిడి బోర్డు ఏనాడూ పరిగణలోకి తీసుకున్న దాఖలాలు లేవన్నారు. తిరుమల స్థానికుల పిల్లలు ఎంతో మంది మంచి చదువులు చదివి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వేలు, ప్రహ్లద, భాస్కర్, వాసుదేవన్, త్రిలోక్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అవాస్తవ వార్తలపై టిటిడి ఖండన

ప్రజాశక్తి - తిరుమల

ఈనెల 22వ తేదీ కర్నాటక రాష్ట్రం మడికెరకు చెందిన బాలుడు మంజునాథ తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భోజనం చేసి బయటకు వస్తూ అపస్మారక స్థితికి వెళ్లాడు. వెంటనే సిబ్బంది స్పందించి తిరుమల అశ్విని ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సలహా మేరకు తిరుపతిలోని స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో బాలుని చేర్చారు. అయితే ఆ బాలుడు మృతిచెందాడు. వాస్తవానికి ఆ బాలుడు దీర్ఘకాలిక గుండె జబ్బుతో బాధపడుతున్నాడని, ఆరేళ్ల మునుపు గుండెకు చికిత్స చేసినట్లు చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రసార మాధ్యమాల్లో ఆ బాలుడు తిరుమలలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో తోపులాట కారణంగా మరణించాడని పేర్కొనడం వాస్తవం కాదన్నారు. టిటిడిపై ఇటువంటి తప్పుడు వార్తలను ప్రచురించరాదని, భక్తుల మనోభావాలు దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించారు.

'గోవిందుని' చెంత... 'కాంట్రాక్టర్ల' చింత

గోవిందుని చెంత కాంట్రాక్టర్లకు బిల్లుల చింత పట్టుకుంది.. వడ్డీకాసుల వాడి వద్ద తాత్కాలిక పనులు చేసే కాంట్రాక్టర్లు బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి, పనులు పూర్తి చేసి, వాటికి వడ్డీలు కట్టుకోలేక అవస్థలు పడుతున్నారు. ఆరు నెలలుగా కోట్లాది రూపాయలు బకాయిలు పెట్టడంతో కాంట్రాక్టర్లు లబోదిబో మంటున్నా టిటిడి యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నది వారి ఆవేదన.

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నిత్యం భక్తుల సందడితో కళకళలాడు తుంటుంది. భక్తులు ముడుపుల రూపంలో హుండీద్వారా నిత్యం కోట్లాది రూపాయలు స్వామివారికి చెల్లిస్తూనే ఉంటారు. ప్రపంచంలోనే అత్యంత ఆదాయం గల దేవాలయం తిరుమల. కేవలం ఒక హుండీ నుంచే రోజుకు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంటుంది. తలనీలాలు, లడ్డు, వడ ఇతరత్రా ప్రసాదాల విక్రయాలు, రూమ్‌లు, శ్రీవారి సేవలు, పలు రకాల దర్శనాల ద్వారా మరింత ఆదాయం వస్తూనే ఉంటుంది. అలాంటి అలయాన్ని పర్యవేక్షించే టిటిడికి డబ్బులకు లోటు లేదు. అలాంటిది పాలకమండలి, ఉన్నతాధికారుల నిర్లక్ష్యమో తెలియదు కానీ టిటిడి ఆధ్వర్యంలో వివిధ రకాల పనులు చేసే కాంట్రాక్టర్లు పనులు పూర్తయినా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మెయింటెనెన్స్ వర్కులు చేసే చిన్నచితక కాంట్రాక్టర్లకు 2024 సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు బిల్లులు పెండింగ్ పెడుతూనే ఉన్నారు. దాదాపు 40 మంది కాంట్రాక్టర్లకు సుమారు70 నుంచి 80 కోట్ల రూపాయలు బిల్లులను పెండింగ్‌లోనే ఉంచారు. ఐదు, పది లక్షల రూపాయల పనులు చేసే కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయలు బకాయిలు ఉంటే మిగత పనులు ఎలా చేయగలమని వారు లోలోనే మదనపడుతున్నారు. శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు, ఒంటిమిట్ట శ్రీరామనవమి ఉత్సవాలు, ప్రస్తుతం జరుగుతున్న కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీనివాసమంగాపురం బ్రహ్మోత్సవాలు, దేవుని కడప ఆలయ ఉత్సవాలు ఇలా పలు టిటిడి అనుబంధ ఆలయాల్లో వివిద రకాల పనులకు జర్మినీ షెడ్లు, ఫ్లెక్సీల ఏర్పాటు, విద్యుత్ లైట్లు అలంకరణ, అరిటిచెట్లు, మామిడి తోరణాలు, క్యూలైన్లు, రహదారులు చుట్టు ఆకర్షణీయమైన పెయింటింగ్, కార్పెట్స్ ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్వహణ, తదితర పనులను చిన్న కాంట్రాక్టర్లకు అప్పగిస్తుంటారు. కానీ వారికి 6 నెలలుగా డబ్బులు మాత్రం చెల్లించలేదు. కాంట్రాక్టర్లు అప్పులు చేసి మరీ, పనులు పూర్తి చేసినా, అందుకు సంబంధించిన బిల్లులు చెల్లంపు జరగలేదు. బిల్లులు పాసైన పై నుంచి డబ్బులు మంజూరు కాలేదు. వచ్చాక ఇస్తామని ఇంజనీరింగ్ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. లక్షలాది రూపాయల అప్పులకు వడ్డీకట్టలేక సంబంధిత గుత్తేదారులు లబోదిబో మంటున్నారు. కాంట్రాక్టర్లకు వచ్చే కాస్తో కూస్తో ఆదాయం కూడా వడ్డీలకే చాలడం లేదు. సార్ మా బిల్లులు చెల్లించండి సార్ అని ఇంజనీరింగ్ అదికారులను అడిగితే... తామేమి చేసేదయ్య బిల్లులు పైకి పంపాము, అకౌంట్స్ సెక్షన్ నుంచి అనుమతులు ఇవ్వలేదు. కాస్త ఓపిక పట్టండి, తామేమి చేయలేమని చేతులెత్తేస్తుండడం గమనార్హం. త్వరలో జరిగే పాలకమండలిలోనైన తమ సమస్యను పరిష్కరించాలని పలువురు గుత్తేదారులు టిటిడి యాజమాన్యాన్ని వేడుకుంటున్నారు.

తిరుపతికి మరిన్ని నిధులివ్వాలి : ఆరణి

తిరుపతి సిటీ : తిరుపతి అభివద్ధికి నిధులు ధారాళంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలను ఆయన దష్టికి తీసుకెళ్ళారు. ముఖ్యంగా తిరుమల బాలాజీ నగర్ లో పెండింగ్ లో ఉన్న ఇళ్ళ శ్లాబ్ నిర్మాణానికి టిటిడి నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. మెగాస్టార్ చిరంజీవి ఎమ్మెల్యేగా తిరుమల స్థానికులకు ఇచ్చిన హామీ పూర్తి స్థాయిలో నెరవేరేందుకు ఇదే సరైన సమయం అని ఆయన సిఎంకు వివరించారు. అలాగే తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివద్ధి పనులకు సంబంధించి మిగిలి ఉన్న పనుల పూర్తితోపాటు గాలిగోపురం మఠం పరిధిలోని శ్రీ కోదండరామస్వామి గుడి జీర్ణోద్దరణ పనులకు టిటిడి చేయూత అందించేలా చేయాలని కోరారు. కాగా తిరుపతిలో బలిజ భవన్ నిర్మాణానికి నిధులివ్వాలన్నారు. తిరుపతిలో 24గంటలు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం మరిన్ని 11కేవి సబ్ స్టేషన్స్ నిర్మాణానికి అనుమతించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలకు 'జ్ఞాన జ్యోతి' తరగతులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విద్యార్థుల్లో జ్ఞానాభివద్ధి, శారీరక అభివద్ధి, బుద్ధి వికాసం భాషాభివద్ధి, సజనాత్మకత, ఫ్రీ హ్యాండ్ డ్రాయింగ్, సామాజిక భావోద్వేగా అభివద్ధి కొరకు అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజులపాటు జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులను మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగిందని సిడిపిఒ సుధారాణి, మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ నాయక్ తెలిపారు. శిక్షణ కార్యక్రమం చివరి రోజైన మంగళవారం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అంగన్వాడీ టీచర్లు తయారుచేసి ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు, రిసోర్స్ పర్సన్ లు ప్రభు కుమార్ శెట్టి, వినోద్ కుమార్, సిఆర్పి వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ముస్తాబైన వాయులింగ క్షేత్రం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

దక్షిణ కైలాసంగా.. వాయులింగ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి మహా శివరాత్రికి ముస్తాబయ్యింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాన్ని నిర్వహించడానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ రకాల పుష్పాలంకరణ భక్తులకు కనువిందు చేస్తోంది. ఆలయానికి నాలుగు ప్రవేశ ద్వారాల్లో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు చూడముచ్చటగా ఉన్నాయి. నవయుగ వారిచే నిర్మించబడిన రాజగోపురం రాజసం ఉట్టిపడుతోంది. లేజర్ లైట్లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. లేజర్ లైట్ల వెలుగులు 30 కిలోమీటర్ల మేర కనువిందు చేస్తున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో ఓంకార నాదం మార్మోగుతోంది. శ్రీకాళహస్తిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో ఏర్పాటు చేసిన తోరణాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. మాడ వీధుల్లో ఏర్పాటు చేసిన దేవతామూర్తుల కటౌట్లు రాత్రివేళలో కనువిందు చేస్తున్నాయి. ఇక స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలయ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దష్ట్యా తొక్కిసలాట జరగకుండా ప్రత్యామ్నాయ కత్రిమ మెట్లను ఏర్పాటు చేశారు.

ఆదిదంపతులకు సర్కారు సారె

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాల్య వివాహాలను నిర్మూలించాలంటూ శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మంగళవారం భారీ ర్యాలీ చేపట్టింది. సుమారు 300 మంది స్కౌట్స్, గైడ్స్ రోవర్లు, రేంజర్లు ప్ల కార్డులు చేతపట్టుకుని పట్టణ వీధులలో వద్దు.. వద్దు.. బాల్య వివాహాలు వద్దు... బాల్యం వయస్సులో పుస్తెల భారం వద్దంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీని శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమీషనర్లు ఎం ఎం రెడ్డి, టి.రమేష్ బాబు, యూత్ ఛైర్మన్, లైఫ్ మెంబెర్ ఎస్ బీ కిషోర్, అజారుద్దీన్, గైడ్ కెప్టెన్లు, పద్మావతి, నిర్మల, సరిత, జీవ, స్కౌట్ మాస్టర్లు మురళి, సుబ్రమణ్యం, మహేంద్ర పాల్గొన్నారు.

నాగపడగ నీడన భక్తకోటికి దర్శనం

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు మంగళవారం రాత్రి శేష వాహనం పైనా, జ్ఞానప్రసూనాంబ అమ్మవారు యాళి వాహనం పైనా భక్తకోటికి దర్శన భాగ్యం కల్పించారు. నాగరాత్రి పరమార్థాన్ని భక్తులకు తెలిసేలా పురవీధుల్లో విహరించారు. కర్పూర హారతులు సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం స్వామి వారు బంగారు హంస వాహనం పైనా, అమ్మవారు చిలుక వాహనం పైనా పురవిహారం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆరో రోజైన బుధవారం రాత్రి నందిసేవ నిర్వహించనున్నారు. ఉదయం స్వామివారు ఇంద్రవిమానంపైన, అమ్మవారు చప్పరంపైన దర్శన భాగ్యం కల్పించనున్నారు.

ఆదిదంపతులకు సర్కారు సారె

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆది దంపతుల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున మంగళవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో బాపి రెడ్డి సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. మణికంఠ ఆలయం వద్ద నుంచి పట్టు వస్త్రాలను మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య వేడుకగా తీసుకెళ్లారు. అలంకార మండపంలో ఈ పట్టు వస్త్రాలను వేదపండితులకు శాస్త్రోక్తంగా అందజేశారు. అనంతరం మంత్రి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఆర్డిఒ భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు ప్రారంభం

రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి - ఏర్పేడు : పాపానాయుడు పేట- గుడిమల్లం బైపాస్ రోడ్డును ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి దశలో భాగంగా ఆలయానికి వచ్చే భక్తులకు సులభతర ప్రయాణం కోసం బైపాస్ రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో బొజ్జల రిషితమ్మ, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బత్తల గిరి నాయుడు, టీడీపీ నేతలు చిరంజీవి నాయుడు, పేరం ధనంజయ నాయుడు, నాగరాజు నాయుడు, కృష్ణప్ప మొదలి, అర్జున్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వార్షికోత్సవం

సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఆక్స్‌ఫర్డ్ స్కూల్ 26వ వార్షికోత్సవం (ఫ్యామిలీ డే)ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివైఈఓ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో చాలా ముఖ్యమైనదన్నారు. తల్లి, తండ్రి తర్వాత గురువే కీలకం అన్నారు. స్కూల్ డైరెక్టర్ జోసెఫ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవటం అలవాటు పడితే లక్ష్యాలను కచ్చితంగా చేరుకోగలరు అన్నారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఏఆర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, డబ్బు, ఆరోగ్యం మూడింటిని సమపాళ్లలో ఉపయోగించుకుంటే గొప్పగా జీవించగలరని తెలిపారు. రీజనల్ డైరెక్టర్ జ్యోతి వేణుగోపాలరావు మాట్లాడుతూ తమ స్కూల్ ఆంధ్రప్రదేశ్ 26 బ్రాంచ్‌లు, తెలంగాణలో 5, కర్ణాటకలో ఐదు బ్రాంచీలు మొత్తం 36 బ్రాంచులతో నడుస్తోందన్నారు. అన్ని బ్రాంచుల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రొఫెసర్ భాస్కర్, ప్రిన్సిపాల్ రాధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కవర్లతో మామిడిలో మరింత దిగుబడి

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో సుమారు 1000 ఎకరాల మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారు. క్రిమి కీటకాల బారినపడకుండా, ఎండలకు తట్టుకునేలా ప్రొటెక్ట్ కవర్లు కట్టడం ద్వారా నాణ్యమైన దిగుబడి రావడమే కాకుండా లాభం కూడా పెరుగుతుందని ఉద్యాన శాఖ అధికారి యామిని మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మామిడి పంట సస్యరక్షణలో భాగంగా కవర్లను రాయితీతో ఉద్యాన శాఖ అందిస్తున్నారు. ఎకరాకు 4 వేల కవర్లు అవసరమవుతాయని, ఒక కవరు విలువ రూ.1.92 పైసలు అవుతుందన్నారు. ప్రభుత్వం 50% రాయితీ అందిస్తుందని తెలియజేశారు. కవర్లు తొడగడం వల్ల కాయలు 30 శాతం రాలకుండా, పక్షుల వలన నష్టం కూడా ఉండదని, కాయ సైజు పెరుగుతుందని మామిడికాయ పూర్తిగా పసుపు రంగులో వస్తుందని తెలిపారు. అపుడు రైతుకు మంచి ధర గిట్టుబాటు అవుతుందన్నారు. రాయితీ కవర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

లార్వా నిర్మూలిస్తే జ్వరాలను కట్టడి చేసినట్లే

ప్రజాశక్తి- దొరవారిసత్రం: లార్వా మూలాలను నియంత్రించగలిగితే, జ్వరాల కట్టడికి అవకాశం ఉంటుందని మెడికల్ ఆఫీసర్ చైతన్య సూచించారు. మంగళవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది పరిసర గ్రామాల్లో లార్వా సర్వే చేసి పాటు, ఫీవర్ సర్వే నిర్వహించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ బాబు, సిహెచ్ఓ సంపూర్ణమ్మ హెచ్ ఎస్ శ్రీదేవి,ఎం ఎల్ హెచ్ పి లు,ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

మార్చి 28న చలో ఢిల్లీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు 23, 24 తేదీల్లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి ఆర్ నాగ్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వదాల రమణ గారు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మార్చ్ 28న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి, అసెంబ్లీ ముట్టడి చేయకముందే సంక్షేమ నిధులు భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక .. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వదాల రమణ ఆధ్వర్యంలో జిల్లా నూతన కౌన్సిల్ సభ్యులు 21 మంది ఆఫీస్ బేరర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా కేశాల రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులుగా శక్తి రవి, ఉపాధ్యక్షులుగా వరుణ్ కుమార్, ప్రకాశ్ చెల్లయ్య, సిద్దయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ శ్రీరాములు, సహాయ కార్యదర్శిగా శెట్టిపల్లి రవి, కార్తిక్, చంద్రబాబు, రాజాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం అవుతున్నా, ఎటువంటి అభివృద్ధి చేయడం లేదని బుచ్చినాయుడు కండ్రిగ మండల వైసీపీ అధ్యక్షుడు కె మణి నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీలో ఎండగడుతుందనే భయంతోనే వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదన్నారు. ప్రజల తరఫున అసెంబ్లీలో ప్రశ్నించే గొంతు లేకపోతే రాష్ట్ర అభివృద్ధి ఎలా జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలుగుదేశం తర్వాత ఎక్కువ సీట్లు తమకు వచ్చాయని, కావున రాజ్యాంగబద్ధంగా వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు మీ డిప్యూటీ సీఎం పదవి రాజ్యాంగబద్ధమేనా అని ప్రశ్నించారు. మీరు ప్రతిపక్షంలో ఉంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, లేదంటే వైసీపీకి ఆ అవకాశం ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఏప్రిల్ 30న పాలిసెట్ ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: పాలిటెక్నికల్ పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30వ తేదీన నిర్వహిస్తారని సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు. మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్షలు, దరఖాస్తు విధానంపై ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు 69 కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఈసారి తిరుపతి జిల్లాలో గూడూరు, తిరుపతితో పాటు సత్యవేడు కేంద్రంగా పాలిసెట్ ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రవేశ పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు జరుగుతుందన్నారు. డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు పాలిసెట్. ఏపీ. నిక్. ఇన్ వెబ్‌సైట్‌లో వెళ్లి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన

ప్రజాశక్తి - పిచ్చాటూరు: బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పర్యటించి ఆలయాల్లో జరిగే మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొంటారు. నారాయణవనం, పిచ్చాటూరు, రామగిరి ఆలయాల్లో అభిషేక కార్యక్రమాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

సంతలో దోపిడీ.. వినియోగదారులను బురిడీ

- నారాయణవనం వారపు సంతలో తూకాలలో మోసం
- వ్యాపారులను దోచుకుంటున్న పాటపాడుకున్న నిర్వాహకులు
- అధికారులూ వినియోగదారులే...!
- అయినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం
- పంచాయతీ నిబంధనలు వర్తించవా..? : ప్రజలు
- పాటపాడుకున్న వారు దౌర్జన్యం చేస్తున్నారు : వ్యాపారులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తిరుపతి జిల్లా, మండల కేంద్రం నారాయణవనంలో ప్రతి మంగళవారం జరిగే సంతలో కూరగాయలు, ఇతర వస్తువుల తూకంలో మోసాలు వ్యాపారులకు పరిపాటి అయ్యింది. 1కిలోకి 200 గ్రాములు కనీసం తక్కువగా వస్తోందని కొనుగోలుదారులు వాపోతున్నారు. వ్యాపారస్తులను ప్రశ్నిస్తే, సంతను వేలం పాడి దక్కించుకున్నవారు మా దగ్గర అధిక రుసుము వసూలు చేస్తున్నారని, అదేవరు అడుగుతారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. మేము జీవనాధారం కోసం కూరగాయలు, ఇతర సామగ్రిని అమ్ముకునే దానికి వస్తే మమ్మల్ని పాటదారులు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాడుకున్న దానికంటే రెట్టింపు మొత్తం తమ వద్ద వసూలు చేస్తున్నారని తెలిపారు. వంద రూపాయలకు పూలు అమ్మితే 100 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, 500 రూపాయలు విలువచేసే కూరగాయల అమ్మితే 150 రూపాయలు ఇవ్వాల్సిందే అని లేకపోతే తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు. బడా వ్యాపారాలు చేసేవారి వద్ద మాత్రం 150 నుంచి 250 రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం వసూలు చేయాలని వ్యాపారస్తులు అడిగితే ఖాళీ చేసి వెళ్లిపోండని హుకుం జారీ చేస్తున్నారని చిరువ్యాపారులు తెలిపారు. సంతలో జరిగే సంఘటనలపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నా, పోలీసులు హెచ్చరికలతో సరిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంతలో దూర ప్రాంతాల నుంచి అమ్ముకోవడానికి వస్తున్న మహిళా వ్యాపారులను, సంత వేలంపాట పాడిన వారు దుర్భాషలాడిన ఘటనలు ఎన్నో ఉన్నాయని మహిళా వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంతలో పంచాయితీ నిబంధనలు వర్తించవా..? ఇది అలుసుగా తీసుకుని తూకాలలో మోసం చేయడం మంచి పద్ధతి కాదని ప్రజలు అంటున్నారు. వ్యాపారులు ఒక్క నెలపాటు వారపు సంతను బహిష్కరిస్తే పాటదారులు, పంచాయతీ అధికారులు దోవకు వస్తారని వినియోగదారులు సూచిస్తున్నారు. వ్యాపారులు తూకాలలో మోసాలు చేస్తూ, పాటదారులు వారిని దోచుకుంటూ, పంచాయతీకి ఆదాయం చేకురుస్తారా అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. తూనికలు కొలత అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

నారాయణవనంలో వారపు సంత

క్రైం న్యూస్

మిలిటరీ కాలనీలో చోరీ

విచారిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుపతి రూరల్, గాంధీపురం పంచాయతీ, మిలిటరీ కాలనీలోని ఓ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు మిలిటరీ కాలనీలోని డోర్ నంబర్ 18-30 నివాసం ఉంటున్న జగదీశ్వర్ నాయుడు ఈనెల 22వ తేదీ ఇంటికి తాళం వేసి చిత్తూరుకు వెళ్లారు. 24వ తేదీ రాత్రి ఇంటికి వచ్చిన అతనికి ఇంటి తాళాలు తెరిచి ఉండడం చూసి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అల్మారాలో ఉన్న 850 గ్రాముల వెండి కామాక్షి దీపం, పూల బుట్ట చోరీకి గురాయ్యాయని జగదీశ్వర్ నాయుడు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేతి వృత్తితో కుటుంబ పోషణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చేతి వృత్తితో తన కుటుంబానికి సహాయ, సహకారాలు అందించవచ్చని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నగరి నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్‌లో టైలరింగ్ కోర్సును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోర్సు పూర్తిగా ఉచితంగా 3 నెలల పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డా .జి. కోటేశ్వరయ్య, డా.వీరయ్య, డా.టి నరసింహులు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ఎస్ పి ఓ సి, ఏ.పర్వీన్ బాను ట్రైనర్, ఎస్ రసూల్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

దవాఖానాకు దారేది..?

రోడ్డుకు అడ్డంగా గుంత తవ్వి వదిలేసిన వైనం..!

ప్రజాశక్తి - పిచ్చా టూరు : సంవత్సరాలు గడుస్తున్న పిచ్చాటూరు పాత శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ ముందు రోడ్డుపై తవ్విన గుంతను పూడ్చడంలేదు. రెండు సంవత్సరాలవుతున్నా ఆ గుంతను పూడ్చకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. నీరువాయిగ్రామం నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి, తాసిల్దార్ కార్యాలయానికి, మండల పరిషత్ కార్యాలయానికి, ప్రభుత్వాన్ని కార్యాలయాలు వెళ్లాలంటే ఈ రోడ్డును స్థానికులు ఆశ్రయిస్తున్నారు. ప్రధాన రహదారిపై గుంత తవ్వడంతో రోడ్డుకు ఇరువైపులా కమ్మి, విద్యుత్ స్తంభాలు ఉండడం వల్ల అత్యవసర సమయంలో రోడ్డులో ప్రయాణించాలంటే సమస్యగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని స్థానికులు, ప్రయాణికులు కోరుకుంటున్నారు. నీరువాయి రోడ్డు దుస్థితిపై ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి స్పందించిన మాజీ మార్కెటింగ్ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టికి తీసుకువెళ్లి గుంతలను పూడ్చి రోడ్డు బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు.

వజ్రవేల్ రెడ్డికి రాజేష్ నివాళి


నివాళి అర్పిస్తున్న నూకతోటి రాజేష్

ప్రజాశక్తి - పిచ్చా టూరు: పిచ్చాటూరు ఎంపీపీ భర్త కేటీ హరిశ్చంద్ర రెడ్డి, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డిల బాబాయ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి నూకతోటి రాజేష్ పిచ్చాటూరుకు చేరుకొని వజ్రవేల్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం సింగిల్ విండో మాజీ చైర్మన్ హరిశ్చంద్ర రెడ్డి, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డిలతో పాటు మృతుని భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్రావేల్ రెడ్డి సోదరులు మురగేష్ రెడ్డి, వైసీపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, మునిరాజ రెడ్డి, గోవిందన్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోరీ ఫెస్టివల్‌లో ఎన్ఎస్‌యు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి విద్యార్థులు ఇటీవల ఒరిస్సా, పూరి నగరంలో నిర్వహించిన గ్లోరీ పెస్టివల్-2025లో వివిధ పోటీలలో మొదటి బహుమతి సాధించారు. వారిని విశ్వవిద్యాలయం విసి ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రాధ్యయనంతో పాటు వివిధ పోటీలలో ప్రతిభ కనబరుస్తున్నారని హర్షాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జ్యోతిషవిభాగ అతిథి అధ్యాపకులు డా.నారాయణ విశ్వవిద్యాల యంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు విజేతలను అభినందించారు.

మానవ ఆరోగ్యంలో ఫార్మస్యూటికల్స్ కీలక పాత్ర : విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : మానవ ఆరోగ్యంలో ఫార్మస్యూటికల్స్ రంగం కీలకపాత్ర వహిస్తుందని ఎస్వీయూ ఇన్చార్జ్ విసి అప్పారావు పేర్కొన్నారు. ఎస్వీయూలోని ఫార్మసీ కళాశాలలో 8వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వర్సిటీ ఇంచార్జీ విసి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ ఆరోగ్యం కాపాడడం ఫార్మసీ విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఓవిఎస్ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, శరత్ బాబు, ఫార్మసీ విద్యార్థులు నాగేంద్ర, సంజయ్, విమల, శ్రేయ, రవి కిషోర్‌లు పాల్గొన్నారు.

చప్పగా ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ బోధన ఉద్యోగుల వార్షిక క్రీడా సాంస్కృతిక సమ్మేళనం చప్పగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి వర్సిటీ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి.కరుణాసాగర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ క్రీడా పోటీలలో వ్యవసాయ వర్సిటీకి చెందిన కృష్ణాజోన్ సిబ్బంది క్రీడలు ఆటలు విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. సాంస్కృతిక అంశాలలో తిరుపతి జోన్ సిబ్బంది ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ ఎంవి రమణ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి.సుమతి, ఎంఎస్వి చలం, సిబ్బంది పాల్గొన్నారు

బీసీల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల సాధనే లక్ష్యంగా మార్చి నెల 12, 13వ తేదీలలో బీసీ మేధావుల సదస్సు నేపథ్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఈ కార్యక్రమానికి దక్షిణాది రాష్ట్రాల బీసీ నేతలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు కోరారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘ నేతలు సుగుణ, షణ్ముగం, ఎం.రెడ్డెప్ప, జి.శ్రీనివాసులు, మల్లి, రెడ్డి శేఖర్, మహేస్, నాగసుబ్బయ్య, రఘురామ్, సుధాకర్ పాల్గొన్నారు.

అప్కాస్ రద్దు చేయొద్దు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆప్కాస్‌ను రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలని మున్సిపల్ కార్మికులు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. గూడూరులో మంగళవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ యం.వెంకటేశ్వరరావుకు తమ సమస్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపినాథ్, గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి. రమణయ్య, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే భవిష్యత్తుకు పునాదులు

సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫాదర్స్ డే

ప్రజాశక్తి - రామచంద్రాపురం: నేటి విద్యార్థులే భవిష్యత్తుకు పునాదులనే విషయాన్ని గుర్తించి ముందుకు సాగాలని ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. రామచంద్రపురం మండలం, వెంకట్రామాపురంలో గల సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్లోరీ ఫార్మా కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రారెడ్డి, స్థానిక ఎస్సై రామాంజనేయులు, స్వన్ కో బయోటెక్ గోపీనాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ విద్యార్థులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పి

ప్రజాశక్తి -ఏర్పేడు : మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ఏర్పాట్లును జిల్లా ఎస్ పి హర్ష వర్ధన్ రాజు, రేణిగుంట డి ఎస్ పీ శ్రీనివాస్ రావు, ఏర్పేడు సి ఐ జయచంద్రలు మంగళవారం సాయంత్రం పరిశీలించారు.

ఆర్కే అబాకస్ విద్యార్థి రిషికేష్‌కు రాష్ట్ర స్థాయి బహుమతి

ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక కెటి రోడ్ అబాకస్ విద్యార్థి రిషికేష్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందినందుకు చాలా గర్వంగా ఉందని సంస్థ డైరెక్టర్ ఆర్కే విమల తెలిపారు. ఆదిత్య లెర్న్ టెక్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు నిర్వహించిన స్టేట్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్స్‌లో ప్రథమ బహుమతి రావడం పట్ల తల్లిదండ్రులైన ఎర్రం శెట్టి సత్యనారాయణ శైలజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనగాని రెడ్డప్ప, రామిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బ్రాంచ్ ఇంచార్జ్ కార్తీక్, ఈశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో వర్క్‌షాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఫిబ్రవరి 25 నుండి 27, 2025 వరకు "డిజైనింగ్ ఎంగేజింగ్ ఎంఓసి లెసన్స్: మాస్టరింగ్ కంటెంట్ క్రియేషన్ అండ్ టెక్నాలజీ" అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్‌ని నిర్వహిస్తోంది. డాక్టర్ ఉమా శంకర్ పాండే, అసోసియేట్ ప్రొఫెసర్, జర్నల్ కాలేజ్ ఆఫ్ జర్నల్ ఆఫ్ జర్నల్‌లో ఉమెన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మాస్ జర్నల్ కలకత్తా, వీరు వర్క్షాప్‌కి రిసోర్స్ పర్సన్ వర్క్‌షాప్ ఎంఓసి పాఠాలను రూపొందించడంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం, ఆన్‌లైన్ విద్యను అందించడంలో సిబ్బంది సామర్థ్యం బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: TIRUPATI
I.A.No.91 OF 2024
O.S.No.296 OF 2024
Y.Chandramouli & another ...Petitioners/Plaintiffs
Vs.
K. Chengalrayulu & others ...Respondents/Defendants
IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: TIRUPATI
O.S.No.296 OF 2024
Y.Chandramouli & another ...Plaintiffs
Vs.
K. Chengalrayulu & others ...Defendants
I.A. NOTICES & SUIT SUMMONS TO THE RESPONDENTS/DEFENDANTS No.4 & 11
To
4: G.Praveen Yadav, S/o G.Rajamanikyam, residing at D.No.2-2-340, Chinthakayala Street, Tirupati, Tirupati District.
11. P.Prameela, W/o G.S.Kesava Chandran, residing at D.No.18-2-292/C7, Yanadi Colony, Tirupati.
Please take notice and suit summons in the I.A. No.91/2024 in the above suit, it is posted to 15.04.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 15.04.2025
M.VANI,
P.MURALIKRISHNA REDDY,
Advocates Tirupati.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, గూడూరు
O.S.No. 88/2024
Andhra Pragathi Grameena Bank
Main Branch, Gudur
Rep by its Branch Manager ...Plaintiff
V/s
Bellam Sampoornamma and Five Others ...Defendants
To
1.Bellam Sampoornamma, W/o, Late Ramanaiah Naidu,
2. Bellam Sumathi, D/o Late Ramanaiah Naidu,
3. Bellam Suresh Naidu, S/o Late Ramanaiah Naidu, All are residing at Saguturu Village, Ozili Mandal - 524402 Tirupati District.
వాది ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, గూడూరు బ్రాంచ్ వారు రూ. 2,88,090/-లు బాకీ వసూలు నిమిత్తం మీ పై దావా దాఖలా చేసిఉన్నందున యిందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల 24.03.2025 ఉదయం 10 గం.లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని, ఈ కోర్టులో హాజరై వారితో మనవి చేసుకోవలసినది లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.
వాయిదా: 24.03.2025
డి. వెంకటేశ్వర రావు
వాది తరపు న్యాయవాది, గూడూరు.
సెల్ : 9866072082.

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జివారికోర్టులో
I.P.No. 30/2020
Puligundram Gopi ...Petitioner
Verses
Pemdurthi Haripriya and 20 others ...Respondents
ఆక్షేపణ నోటీసు
R7) Malapapala Mahalakshmi, W/o. Guravaiah, NTR Nagar, Srikalahasti, Chittoor Dist.
R21) Hymavathamma, W/o. Venkata Ramanaiah, Thadiparthi (v), Thottambedu (m), Chittoor Dist.,
పై నెంబరు ఐ.పి.లో పిటిషనరు తనని Insolvent గా డిక్లేర్ చేయమని పై కోర్టులో I.P. పెట్టి వున్నందున మీకు ఆక్షేపణలు వున్న యెడల తేదీ 5.3.2025న ఉదయం 10:30లకు పై కోర్టులో మీరుగాని, మీ తరపు లాయరు గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు
ఎ. కోటేశ్వర రావు
పిటీషనరు తరపున వకీలు, గూడూరు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) TIRUPATI
O.S.No. 71 / 2024
D.Sudhakar ...Plaintiff
V/s
C.Sarojamma and 8 others ...Defendants
Suit summons and notices in IA No.472/2024 to the Defendants/Respondents Nos.1 and 2
D-1) C.Sarojamma W/o Late C.Janakiramaiah Pillai, Chitthuru Village, Kovanuru Post, Thottambedu Mandal, Tirupati District
D-2) Chiruthanuru Janaki W/o Late Chiruthanuru Ramakrishna, D.No.1-31, Avilala Village and Post, Tirupati Rural Mandal, Tirupati District.
Please take suit summons and notice in IA No.472/2024 that in the above suit/petition filed by the plaintiff/petitioner against you are posted to **08-04-2025** for your appearance before the above court. If you got any objections, attend the above court on the above date at 10-30 a.m. and file the same. Failing which the matter will be decided exparte.
Hearing Date: 08.04.2025
D.JAYACHANDRA
Advocate, Tirupati.

IN THE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE - TIRUPATI
I.A. NO. 686/2023, O.S. NO. 302/2018
C. Gopinath
Rep by his G.P.Agent B. Hemasekhar Reddy ...Petitioner/Plaintiff
V/s
1. A. Sailaja @ P. Sailaja
2. A. Ramakrishna Naidu
3. Zilani Basha ...Respondents/Defendants
Summons/Notices to Respondent/Defendant No. 1 and 2
R/D1) A. Sailaja @P. Sailaja
W/o A. Ramakrishna Naidu
Hindu, aged about 47 years
R/D2) A. Ramakrishna Naidu
Hindu, aged about 50 years
Both Respondent/Defendant No. 1 & 2 are residing At D. No. 6-1-67/A, K.T. Road, Tirupati.
Please take notice/suit that the above case is posted on 13th March 2025 for your appearance. you are requested to appear before the above Hon'ble Court on 13th March 2025 by to 10.30 A.M. either in person or through your advocate or otherwise the matter will be decided in your absence and you will be set exparte.
PERALA JAYACHANDRA
Advocate- Tirupati

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) SRIKALAHASTI
I.A.No.985/2024
H.M.O.P No.14/2018
Between
Devalla Roja ....Petitioner
And
Devalla Raja Babu ...Respondent
NOTICE TO RESPONDENT
To
Devalla Raja Babu,
S/o D.Satheiah, Residing at
Pudi Chennakesava Puram Village,
KVB Puram Mandal,
Tirupati District.
Whereas the above named Petitioner has filed the above Petition before the said Hon'ble Court for Recall the Petitioner in the above case on her side. As per the orders of the said Hon'ble Court the same is intimated to you by way of Publication and the above case is posted on 05-03-2025 for your appearance. Hence you are be present either in person or through your counsel on 05-03-2025 at about 10:30 A.M before the said Hon ble Court or otherwise the matter will be decided ex-parte.
S. Nisar Ahmad, B.A, B.L,
Advocate for Petitioner,
Srikalahasti.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) SRIKALAHASTI
I.A.No.986/2024
H.M.O.P No.14/2018
Between
Devalla Roja ....Petitioner
And
Devalla Raja Babu ...Respondent
NOTICE TO RESPONDENT
To
Devalla Raja Babu,
S/o D.Satheiah, Residing at
Pudi Chennakesava Puram Village,
KVB Puram Mandal,
Tirupati District.
Whereas the above named Petitioner has filed the above Petition before the said Hon'ble Court for filing Documents on behalf of the Petitioner in the above case on her side. As per the orders of the Said Hon 'ble Court the same is intimated to you by way of Publication and the above case is posted on 05-03-2025 for your appearance. Hence you are be present either in person or through your counsel on 05-03-2025 at about 10:30 A.M before the said Hon'ble Court or otherwise the matter will be decided ex-parte.
S. Nisar Ahmad, B.A, B.L,
Advocate for Petitioner,
Srikalahasti.



IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) SRIKALAHASTI
I.A.No.984/2024
H.M.O.P No.14/2018
Between
Devalla Roja ....Petitioner
And
Devalla Raja Babu ...Respondent
NOTICE TO RESPONDENT
To
Devalla Raja Babu,
S/o D.Satheiah, Residing at
Pudi Chennakesava Puram Village,
KVB Puram Mandal,
Tirupati District.
Whereas the above named Petitioner has filed the above Petition before the said Hon'ble Court for Reopen the above case on her side. As per the orders of the said Hon'ble Cout the same is intimated to you by way of Publication and the above case is posted on 05-03-2025 for your appearance. Hence you are be present either in person or through your Counsel on 05-03-2025 at about 10:30 A.M before the said Hon ble court or otherwise the matter will be decided ex-parte
S. Nisar Ahmad, B.A, B.L,
Advocate for Petitioner,
Srikalahasti.

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.No: 33 / 2024
పావులూరు క్రిష్ణమ నాయుడు ... పిటిషనర్
V/s
1. మలినేని కృష్ణ రావు
2. వరువూరు ఆదినారాయణ దాస్
3. అమ్మినేని పుల్లయ్య
4. తల్లూరు భాస్కర్ నాయుడు ... రెస్పాండెంట్లు
జనరల్ నోటీసు
పై నెంబరు ఐ.పి. లో పిటిషనరు తనని దివాలాదారునిగా నిర్ధారించమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో డేటార్ ఐ.పి.నెం.33/2024 ను దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి. విషయమై ఎవ్వరికైన ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో అట్టి వారు తేదీ: 04-03-2025 న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు నందు వ్యక్తిగతముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేనట్లుగా మీ పరోక్షముగా తీర్మానించబడును.
ఇట్లు
సి.వి.వి సాయి వర ప్రసాద్, బి.ఎ., బి.ఎల్.,
పట్నం. శ్రీనివాసులు, ఎం.కామ్., ఎల్.ఎల్. బి.,
పిటిషనరు తరుపు న్యాయవాదులు
వెంకటగిరి

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. No.291 OF 2024
O.S. No.16 OF 2024
D. Sunitha ...Petitioner/Plaintiff
Vs.
R. Paradesi & others ...Respondents/Defendants
I.A. NOTICE TO THE PROPOSED PARTY UNDER ORDER 1 RULE 10 CPC
To
4. A.Kiran Kumar Reddy, S/o A.Venkatarami Reddy, residing at D.No.19-9-3/A3/211, 2nd Floor, A-Block, Chalapathi Towers, Jaya Nagar, Tirupati. **(Proposed party)**
Please take notice in the I.A. No.291/2024, it is posted to 25.03.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 25.03.2025
M.VANI,
P.MURALIKRISHNA REDDY,
Advocates, Tirupati.

గడువు లోపు పల్లె పండుగ పనులు పూర్తి చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచి, గడువులోపు పూర్తి చేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా నీటిపారుదల సంస్థ ప్రధాన కార్యాలయంలో ఈజీఎస్ రాష్ట్ర సంచాలకులు షణ్ముఖ శర్మ, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్, డిఈలు, ఏఈలు, డ్వామా ఏపీడిలు, ఏపీవోలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన ఫామ్ పాండ్స్, సీసీ రోడ్లు, సోక్ పిట్స్, పశువుల షెడ్ల నిర్మాణం, నిర్మాణం ఏ మేరకు పూర్తయ్యాయి, ఎప్పటిలోగా పూర్తి చేయగలం వంటి విషయాలను చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఈ కార్యక్రమాలను పూర్తి చేయాలని, అందరూ సమన్వయంతో లక్ష్యం వైపు దృష్టి సారించాలని సూచించారు.

సిద్ధేశ్వరాలయంలో నవ చండీయాగ హోమం

ప్రజాశక్తి -ఏర్పేడు : చిందేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పార్వతి సమేత సిద్దేశ్వర దేవస్థానంలో నవ చండీయాగం హోమం అత్యంత పవిత్రంగా జరిగినదని ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయంలో రేపు మహాశివరాత్రికి ఉదయం ప్రాత కాలారాధన, స్వామి అమ్మవారి శాంతి కళ్యాణం, సాయంత్రం రుద్రాభిషేకం, రాత్రి లింగోద్భవ అన్నాభిషేక విశేష పూజలు జరుగుతాయని తెలియజేశారు.

జలకంటేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండలంలోని రాయల చెరువు కట్ట కింద ఉన్న పురాతనమైన జలకంఠేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి ఆలయాల్లో నేడు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. నేడు ఉదయం నాలుగు గంటలకు అభిషేకాలు, సాయంత్రం ఏడు గంటలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ దర్శనం భక్తులకు కల్పిస్తామని ఆలయ నిర్వహకులు తెలిపారు.

శ్రీవారి భక్తులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవు

టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు హెచ్చరిక



ప్రజాశక్తి - తిరుమల : శ్రీవారి భక్తులను దర్శనాల పేరుతో మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు హెచ్చరించారు. టీటీడీ పీఆర్వో అని చెప్పుకుంటూ ప్రసాద్ అనే పేరుతో చెలామణి అవుతూ ఒక వ్యక్తి ఛైర్మన్ ఫోటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని తిరుమల సమాచారం అనే గ్రూప్ ద్వారా ఎన్ఆర్ఐ భక్తుల నుండి శ్రీవారి దర్శన టికెట్ల ఆశజూపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎన్ఆర్ఐ భక్తుడు గోపాల్ రాజు చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, చర్యలు తీసుకోవాలని టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులకు ఆదేశించారు. విజిలెన్స్ వింగ్ సిబ్బంది బాధితుడి నుండి వివరాలు సేకరించి చేపట్టిన ప్రాథమిక విచారణలో నిందితుడు హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీకి చెందిన మహ్మద్ జావేద్ ఖాన్‌గా గుర్తించారు. విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో నిందితుడు వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎన్ఆర్ఐ భక్తుల నుండి దర్శనం పేరుతో భారీ మొత్తంలో వసూలు చేస్తూ వారి దగ్గర నుండి డబ్బు ముట్టాక వారిని గ్రూప్ నుండి రిమూవ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. శ్రీవారి భక్తులను మోసం చేసే ఏ ఒక్కరిని ఉపేక్షించమని, దళారులు, మోసగాళ్లపై కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా నకిలీ వెబ్ సైట్లను, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని, టీటీడీ అధికారిక వెబ్ సైట్ ద్వారానే దర్శనం, వసతి బుక్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి దాతగా స్వర్గీయ నీలం శెట్టి విఠల్ రావు వ్యవహరించారు.

శ్రీహరాశరేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి - రామచంద్రాపురం: తిరుపతి రూరల్, యోగి మల్లవరంలో వెలసిన శ్రీ హరాశరేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నేడు జరుగనున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

సదాశివేశ్వర అన్నదాన ట్రస్ట్‌చే అన్నదానం

శివ భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులకు, తడుకు పంచాయతీ, నాగిలేరు శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానంలో సదాశివేశ్వర అన్నదాన ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వాసన్ ఐ కేర్, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్స్ సంయుక్తంగా భక్తులకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశివేశ్వర అన్నదానట్రస్ట్ అధ్యక్షుడు మాధవ రాజు, హేమ సుందర్ వర్మ, ఎం సుబ్రహ్మణ్యం రాజు, వర్మ రాజు, బాలాజీ, జయ శేఖర్, రాధాకృష్ణ , కోదండ రాజు,ఆదినారాయణ, ముకుంద రాజు,డాక్టర్ అశ్రీత, ఆస్టర్ వాలంటీర్స్ ఎగ్జిక్యూటివ్ మౌళిధర్, వైద్య సిబ్బంది, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీ కళ్యాణ వెంకన్న రథోత్సవం



ప్రజాశక్తి - తిరుపతి సిటీ : శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి రథారూఢుడై భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఎస్ఇ మనోహరం, ఇఇ జగనోహ్మన్ రెడ్డి, విజివో సదాలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు చక్రస్నానం, ధ్వజావరోహణం

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన బుధవారం ఉదయం చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి తెలిపారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించి అనంతరం ఉదయం 10 గంటలకు పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి వాహనంపై ఊరేగింపు కార్యక్రమం, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ధ్వజావరోహణ కార్యక్రమం, 9 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలకనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

ఆప్కాస్ రద్దు చేయొద్దు

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆఫ్కాస్ రద్దు వద్దు, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ పుత్తూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులుసిఐటియుపట్టణ అధ్యక్షులు ఎ.విజయ్, కె.మునెయ్య, మణికంఠం, డిల్లి, అంకయ్య కుమార్, చెంచయ్య, సుభాషిణి, జయంతి, కోమల, తదితరులు పాల్గొన్నారు.

ఆట, పాటలతో విద్యనందించండి

అంగన్వాడి కార్యకర్తల ముగింపు సమావేశంలో ఎంఈఓ పద్మావతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పిల్లలకు ఆట, పాట, మాట, కథ హావాభావాలతో విద్యను అందించాలని మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి తెలిపారు. వడమాల పేట మండలం, జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలలో మంగళవారం అంగన్వాడి 120 రోజుల (జ్ఞాన జ్యోతి అంగన్వాడీ శిక్షణ 6 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం) ఎం ఇ ఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తులసి రామ్, నాగరాజు, ప్రభావతి, జయశ్రీ, రోజా రమణి, మనీలా, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

మహిళా టైలర్స్ డే రోజున సేవా కార్యక్రమాలు

తాసిల్దారుకు ఆహ్వానం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మహిళ టైలర్స్ డే పురస్కరించుకొని పుత్తూరు మున్సిపాలిటీ మహిళ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఈ నెల 28వ తేదీన కళ్యాణపురం వృద్ధాశ్రమంలో అన్నదానం, పలు సాంఘిక సేవ కార్యక్రమాలు జరుపనున్నారు. పుత్తూరు తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్‌లను మహిళ టైలర్స్ మంగళవారం కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ డైరెక్టర్ నాగరత్నం, ఉపాధ్యక్షురాలు పుష్పలత, కమిటీ డైరెక్టర్ శైలజ నిర్మల, కమిటీ డైరెక్టర్ రజిని పాల్గొన్నారు.

అవంతి కోన (ఉబ్బలమడుగు) బందోబస్తు

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పర్యటక కేంద్రమైన ఉబ్బలమడుగులో (అవంతి కోన) వెలసి ఉన్న సిద్దేశ్వర స్వామిని దర్శనానికి భక్తుల తాకిడి ఉంటుంది. ఎలాంటి ప్రమాదాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై విశ్వనాథ నాయుడు ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.